సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

మంగళవారం 28 జనవరి 2025 , పేజీలు 04

అదిలాబాద్ - మంచిర్యాల

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై

# అధికారుల సమన్వయంతో చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అమంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు,హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన పేరోజ బాను తన భర్త సౌదీ అరేబియా దేశానికి ఉపాధి కొరకు వెళ్లి ఇటీవల ఇంటికి వచ్చాడని, వచ్చిన నెల రోజులకే క్యాన్సర్ కారణంగా మృతి చెందారని, ప్రభుత్వ జి.ఓ. 216 ప్రకారం పరిహారం ( మిగితా2లో )



ప్రజావాణి దరఖాస్తుల

# పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి 27 జనవరి సూర్య మేజర్ న్యూస్

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ కు చెందిన ససోల గంగామణి తనకు వైద్య కళాశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన ఇప్ప ధరణి తమ కుటుంబం గుడిసెలో నివసిస్తుందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా2లో )



## ప్రజల సమస్యలను

# త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, మిగితా 2లో



## నిర్మల్ పురపాలక ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్

నిర్మల్ జనవరి 27, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ మున్సిపల్ ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ,







నిర్మల్ మున్సిపాలిటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, నిర్మల్ మున్సిపాలిటీను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమయానికి అన్ని రకాల పన్నుల వసూలును పూర్తి చేయాలని అన్నారు. నిర్మల్ మున్సిపాలిటీకి ప్రగతికి సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలని తెలిపారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఇటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ హరిభువన్, పట్టణ ప్రణాళిక అధికారి హరీష్, ఆర్వో అనూఫ్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ [స్థానిక సంస్థలు] దీపక్ తివారి

కాగజ్ నగర్ ,జనవరి 27, సూర్య మేజర్ న్యూస్ :

పురపాలక సంఘాల పాలకవర్గం పదవీకాలం ఈ నెల 26వ తేదీతో



ముగిసినందున జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ మున్సిపాలిటీల పాలకవర్గ పదవీకాలం ముగిసినందున ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిష్కరించే దిశగా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి. డా.జి.జానకి షర్మిల

నిర్మల్ జనవరి 27, సూర్య మేజర్ న్యూస్

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డా.జి.జానకి షర్మిల సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్ఐ , సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని ,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండాస్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.





## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై
# అధికారుల సమన్వయంతో చర్యలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మొదటి పేజీ తరువాయి....**

అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన రామగిరి నాగమణి గత సంవత్సరాలుగా తాము కిరాయి ఇంట్లో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన నాగరాజు నాగమణి, భీమారం మండల కేంద్రానికి చెందిన మాటేటి మల్లికలు తమ తండ్రికి సంబంధించిన భూమిని తమకు తెలియకుండా పట్టా చేసుకున్నారని, వీటిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన తోకల హనుమంతు తనకు రాజారాం గ్రామ శివారులో ఉన్న భూమిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకొనగా కోర్టు ద్వారా తాను తిరిగి పొందానని, ఇట్టి భూమిని రెవెన్యూ రికార్డులలో తన పేరిట నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి. హేమలత తాను ప్రభుత్వ జి.ఓ.59 ప్రకారం ఇంటితో సహా భూమిని పొందానని, తనకు సంబంధిత పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన మహమ్మద్ అహ్మద్ తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి కొలతలు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం రెవెన్యూ శాఖ సంబంధించిన డైరీ- 2025ను అధికారులు, చెన్నూర్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళలతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల
# పరిష్కారంపై ప్రత్యేక చర్యలు
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

రెబ్బెన మండలం దేవుల గూడా గ్రామానికి చెందిన జర్పుల సౌమ్య పల్లవి తాను సికిల్ సెల్ వ్యాధి తో బాధపడుతున్నానని, చికిత్స కొరకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం హడ్కో కాలనీకి చెందిన మార్క భాగ్యలక్ష్మి తాము సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, ఇంటి స్థలం కూడా లేనందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం గూండి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు బట్టుపల్లి స్వప్న తమ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేసిన పనికి బిల్లులు చెల్లించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం సందీప్ నగర్ కు చెందిన కుమరం కాసుబాయి తన భర్త పేరిట అంకుసాపూర్ గ్రామంలో గల పట్టా భూమిని తన పేరిట మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామానికి చెందిన యువకులు కొమ్ముగూడెం గ్రామంలో గల ప్రభుత్వ భూములను రాజకీయ నాయకుల అండతో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం రాస్పెల్లి గ్రామానికి చెందిన వార్ల వెంకటేశం తమ తల్లిదండ్రుల పేరిట గల భూమిని విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలంలోని అడ గ్రామానికి చెందిన గ్రామ సమైక్య అధ్యక్షురాలు అంకాలి ఆడ పాఠశాలలో చేసిన మూత్రశాలల పనులకు గాను బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పనిచేసే త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండలాలకు పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులకు పథకాల ఫలాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



## గంగాపూర్ వెంకటేశ్వర స్వామి జాతరను ఘనంగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో జరిగే జాతర వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ఈనెల 11 నుండి 13వ తేదీ వరకు జరగనున్న శ్రీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జాతర ఉత్సవాల సంబంధిత ఆహ్వాన పత్రికలు, గోడ ప్రతులను దేవాదాయ శాఖ అధికారులు, నాయకులు, కమిటీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర ఉత్సవాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాల కల్పనకు అధికారులు, కమిటీ ప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి, జాతరను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మంచిర్యాల ఆర్డీవోకి ఆత్మీయ సన్మానం చేసిన రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట పైన వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరి శ్రీనివాసరావు మంచిర్యాల ఆర్డీవోకి పూల బోకే అందజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో జి. శ్రీనివాస రావు మాట్లాడుతూ రాముని చెరువు అభివృద్ధికి,వాకర్స్ ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని పేర్కొన్నారూ.ఈ కార్యక్రమములో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజిల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షుడు ఆకుల సత్యన్న,ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని,కార్యదర్శులు పి రామ్ రెడ్డి,పూజారి నర్సయ్య,రవి సాగర్,నలవోదారంలు జి.సత్యనారాయణమూర్తి, రాధేశ్యామ్,శ్రీనివాసరెడ్డి,పోటు సుధాకర్ రెడ్డి, మాజీ సి టి ఓ బి రవీందర్,కార్యవర్గ సభ్యులు ఓరం రాధాకృష్ణ,ఆడిచర్ల రాజేశం,అంకం చంద్రయ్య,బోడ రాజమౌళి,వడ్డే పోషం,అడిచర్ల సత్యనారాయణ,బి లక్ష్మీనారాయణ గౌడ్,చిప్ప రామస్వామి,గుండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమం



అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందిన, ప్రత్యేకాధికారులంతా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, పదవతరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించాలన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పరీక్షా ఫలితాల వివరాలను అందజేయాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయ అధికారులు , సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు వివిధ శాఖల ఉద్యోగులందరూ ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు,సిబ్బంది శనివారాలు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలాల్లో పిహెచ్ సిలు,సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో
# బెల్లంపల్లి ఏసిపి రవికుమార్‌కు ఘన సన్మానం

**బెల్లంపల్లి, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ను నిన్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా అత్యుత్తమ విశిష్ట సేవలకు గాను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఏసీపీ రవికుమార్ ను



చాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం గోపాల్, ప్రధాన కార్యదర్శి ఐలయ్య, అధికార ప్రతినిధి మధు, వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కోటాలో దివ్యాంగులకు అన్యాయం

**సారంగాపూర్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

సారంగపూర్ మండల కేంద్రానికి చెందిన పిట్ల అంజయ్య పుట్టినప్పటి నుండి సారంగాపూర్ గ్రామంలో నివసిస్తున్నారు. చాలా నిరుపేద కుటుంబానికి చెందిన పిట్ల అంజయ్యకు గత బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ లిస్టులో పేరు రాలేదని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుంది అని అనుకుంటే ఇప్పుడు కూడా అన్యాయం జరిగిందని తీవ్ర మనో వేదానికి గురి అయ్యాడు. సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.



### జిల్లా నుండి ఉత్పత్తుల ఎగుమతి

# శాతాన్ని పెంపొందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లా నుండి ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, ఉద్యానవన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, బ్యాంకింగ్, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా ఉత్పత్తుల ఎగుమతి అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, పరిశ్రమల రంగాలను ప్రోత్సహిస్తూ ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేస్తూనే అధిక మొత్తంలో ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఉత్పత్తుల ఎగుమతిని పెంచే విధంగా అధికారులు కార్యచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. మామిడి, వరిధాన్యం ఎగుమతులపై అధిక దృష్టి సారించాలని, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్-స్టోరేజ్ సెంటర్లను ఏర్పాటు చేసి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద కార్పెంటర్, బోట్ మేకర్, బ్లాక్ స్మిత్, పనిముట్ల తయారీ, లాక్ స్మిత్, శిల్పకారులు, స్వర్ణకారులు, కుమ్మరులు, పాదరక్షల తయారీ, మేస్త్రీలు, బుట్టల తయారీ, దర్జీలు, దోభిలు, మంగలి ఇతర వృత్తులకు సంబంధించి ఆర్థిక చేయూత అందించడం ద్వారా కులవృత్తుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని, పథకంపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ఆరోగ్యంపై

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గోడవెల్లి గ్రామంలో గల మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, సరుకుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. భోజనం వండక ముందు, వండిన తరువాత ఫోటోలు క్రమం తప్పకుండా తీయాలని, పాఠశాల కమిటీ వండిన భోజనాన్ని విద్యార్థులు తినకముందు రుచి చూడాలని తెలిపారు. పాఠశాల, కళాశాల భవనాన్ని, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు సరిపడా స్నానపు గదులు, మూత్రశాలలు, సౌచాలయాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రణాళికాబద్ధంగా సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల

### ప్రదర్శన విజయవంతం చేయాలి

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోర్ల వెంకటేష్ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల తో సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయటకు ప్రతి గ్రామం మాదిగ ప్రజలు,మేధావులు విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మాదిగల బలప్రదర్శన కోసం నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి పెద్దఎత్తున మాదిగలు, ఉప కులాలు, డప్పుకళాకారులు, రచయితలు డప్పు చంకనేసుకొని తరలిరావాలని కోరారు. కాంగ్రెస్‌ప్రభుత్వం వర్గీక రణకు కట్టుబడి ఉండి వెంటనే చేపట్టాల న్నారు. ఏబీసీడీ వర్గీకరణ పూర్తయ్యే వరకు వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. లక్ష డప్పులు,వెయ్యి గొంతుకల భారీబహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయేవిధంగా చూడాల్సిన బాధ్యత మాదిగ ప్రజల పై ఉండన్నారు. కొంత మంది కుట్ర దారులు వర్గీకరణకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కుట్ర దారుల అడ్డంకులను అధిగమించి వర్గీకరణ సాధిస్తామన్నారు. రానున్న రోజుల్లో తగిన గుణపాఠం



చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు గోగర్ల అశోక్, గౌరవాధ్యక్షులు గైక్వాడ్ రామచందర్, గోగర్ల రాజయ్య, నాయకులు కంబాల శ్రీనివాస్,చంద్రశేఖర్, తిరుసుల్ల సాయికుమార్,పోర్ల స్వామి,లింగయ్య, పెంటపర్తి మహేష్,రామిళ్ళ మహేష్, కూటికల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలను మాయమాటలు చెప్పి డబ్బులు

### కాజేసిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్

**జన్నారం,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్:**

ఏకంగా అక్రమ పద్ధతిలో ప్రజలకు మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసి చేతులెత్తేసిన జన్నారం మండలం కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు జాడి మురళి ని సోమవారం మంచిర్యాల డీఈవో యాదయ్య సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని కలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న చెందిన పొనకల్ గ్రామానికి చెందిన మామిడి నరసయ్య అనే ఉపాధ్యాయుడి నుంచి రకరకాలుగా మాయ మాటలు చెప్పి ఎక్కువ లాభాలు పొందవచ్చనీ నమ్మబలికి తన్విత ఆయుర్వేదిక్ స్కీమ్ లో జాడి మురళి చేర్పించి 24 లక్షలు పెట్టించి ప్రస్తుతం తమకేమీ తెలియదని బుకాయించాడని ఈనెల 14న జాడి మురళిపై జన్నారం పోలీస్ స్టేషన్లో నరసయ్య ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రకరకాల కోణాలపై విచారణ జరిపి జాడి మురళిపై కేసు నమోదు చేసి ఈనెల 24న అరెస్టు చేసి లక్షెట్టి పేట కోర్టులో హాజరు పరచడం జరిగిందని జన్నారం ఎస్సై రాజవర్ధన్ తెలిపారు. లక్షెట్టిపేట న్యాయమూర్తి జాడి మురళికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ లక్షెటిపేట జైలుకు పంపారని తెలిపారు. కిష్టాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండ రాజన్న ఇచ్చిన నివేదిక ఆధారంగా జాడి మురళిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని మంచిర్యాల విద్యాశాఖ అధికారి యాదయ్య స్థానిక విలేకరులకు తెలిపారు.

### రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయాకుడదు

### - తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

**బెల్లంపల్లి (తాండూర్)జనవరి27,సూర్య మేజర్ న్యూస్**

హొటల్,షాపుల ముందు, రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయకుండా షాపుల యజమానులు చూసుకోవాలని ఎస్ఐ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తాలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు, దుకాణాల




యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కిరాణ దుకాణాల ముందు,హొటల ముందు ఇతర షాపుల ముందు, వాహనాలు నిలుపాకుండా షాపు యాజమానులు చూడాలని అన్నారు. కొనుగోలుదారుడు షాపులో వస్తువులు కోనుగోలు చేసిన తర్వాత అతను తేచ్చుకున్న వాహనాన్ని తీపించాలని రాకపోకలు సాగించే, వాహనాలకు,ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఎక్కువ సమయం వాహనాలను రోడ్డుపైన నిలిపితే జరిమాన వేస్తామని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని బైక్‌పై వెళ్లినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలన్నారు. ఏ సమయంలోనైనా, ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రజల్లో కూడా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు, దుకాణం యాజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

### మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా 25 లక్షలతో పనులు ప్రారంభించిన ఆడే గజేందర్

**నేరడిగొండ జనవరి 27. సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆడే గజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 25 లక్షల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ




పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని బూతు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. తొందరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకు తేవాలని నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆర్య వసంత్, జనార్ధన్, ఏ రాజు రెడ్డి, మధుకర్, జాదవ్ కపిల్ దేవ్, పాల శంకర్, కాంగ్రెస్ నాయకులు ప్రజలు ఉన్నారు.

### టీఎస్ యూటిఫ్ రాష్ట్ర కార్యదర్శికి

# శుభాకాంక్షలు తెలిపిన మండల కమిటీ

**తలమడుగు జనవరి 27 సూర్య మేజర్ న్యూస్ :**

టీఎస్ యూటిఫ్ రాష్ట్ర కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన వెంకట్ ను తలమడుగు మండల యూటిఫ్ బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల పరిరక్షణ కొరకు ఉపాధ్యాయుల సమస్యల మీద అలుపెరుగని పోరాటం టీస్ యూటిఫ్ చేస్తుందని అధ్యయనం ఆధ్యాపనం సామజిక స్పృహ తో ముందుకు వెళ్తుందని వారు తెలిపారు . ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కె శంకర్ ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు గణేష్, కార్యదర్శి అశోక్, సురేష్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ నారాయణ పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచానికి చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చిన ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచంలో మొట్టమొదటి కరెంటు బల్బు ఆవిష్కరించిన రోజునే ఎలక్ట్రిషియన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు. సోమవారం ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్ రంగంలో అనూహ్యమైన మార్పులతో మనిషి జీవన విధానం నేడు ఎల్ ఈ డి దీప కాంతులతో వెలిగిపోతున్నదని, అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవారని, సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవని, నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయని, అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదును పెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు. ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక




పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేటి మన ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ రోజున ఎలక్ట్రిషన్స్ అందరూ ఒక పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని, ఎలక్ట్రిషన్స్ అందరూ ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ లు, ప్లంబర్స్ పాల్గొన్నారు.

### ఓల్డ్ స్పెన్షన్ స్కీం అమలు చేయాలని

## తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత

**ఇచ్చోడ, జనవరి 27,సూర్య మేజర్ న్యూస్**

సీప్స్ కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ కు బదులుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ (యూ పీఎస్) ని వ్యతిరేకిస్తూ పి ఆర్ టి యూ జిల్లా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు పి ఆర్ టి యూ ఇచ్చోడ



శాఖ సోమవారం భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్‌లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఒప్స్ పునరుద్ధించాలని కోరుతూ ఇచ్చోడ మండల తహసీల్దారుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల చంద్ర ఠాక్రె , ఇచ్చోడ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, ప్రధాన కార్యదర్శి రమేశ్ పవార్,జిల్లా ఉపాధ్యక్షులు రాథోడ్ సంతోష్ కుమార్,మేస్రం నాగేశ్వరరావు, కాశీనాథ్,జాడె దీపక్,కంఠేశ్వర్,కాంతయ్య,సురెష్ రాథోడ్,జాదవ్ శ్రీనివాస్, మంజూష ఇతర ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

## విలీన సభను జయప్రదం చేయండి

**కెరమెరి , సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 28న ఖమ్మంలో జరిగే పి,డి, ఎస్ ,యు,ల విలీన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఉపాధ్యక్షులు లెనిన్ విద్యార్థులతో కలిసి మిగిలిన సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి,డి,ఎస్, యు,ఉస్మానియా యూనివర్సిటీలో పురుడోసుకొని నేడు దేశవ్యాప్తంగా పీడిత విద్యార్థుల పక్షాన పోరాడుతుంది. 50 సంవత్సరాల సుదీర్ఘ పోరాట వారసత్వం పి,డి, ఎస్,యు సొంతం రాజ్యం, పాలక ప్రభుత్వాలు ఎంతటి నిర్బంధం ప్రయోగించినా ఎప్పటికప్పుడు వాటికి సవాలు విసురుతు తన ప్రత్యేకతను చాటుకుంట దన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిండే స్వప్న, శిరీష, సంగీత, సౌమ్య,స్వాతి, మమత, గంభీర్, విటల్, ప్రణయ్, మాణిక్ రావు, తరుణ్, తుకారం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




### తాండూర్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**బెల్లంపల్లి (తాండూర్ ), జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ ఆధ్వర్యంలో కాక వేంకటస్వామి, మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం మాదారం పోలీస్ స్టేషన్ మైదానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసిసి రాష్ట్ర ప్రచార కమిటీ



జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, సిఐ కుమారస్వామి,ఎస్ఐ కిరణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ ఈసా,మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జుబైర్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ఆలోచనతో ఆటల మీద శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ శ్రీధర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంతెన శివకృష్ణ,గౌస్,ఆదమ్ ఖాన్, జావీద్,శంకర్ గౌడ్,సింగరావ్, రఘు,పెద్దబోయిన రవి,డా,శంకర్ డా,సత్యం రవితేజ,కోరాళ్ల శంకర్,సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**జన్నారం, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్** : జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి సోమవారం జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటి వారి మాటలను తాము పట్టించుకోబోమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి జిల్లా మహిళా సంక్షేమ అధికారి రవుఫ్ ఖాన్, లక్షెట్టిపేట సిడిపిఓ రేష్మ,ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మిక్కిలినేని రాజశేఖర్, కంప సుధీర్, సయ్యద్ ఇసాక్,సుధాకర్‌నాయక్,రమేష్,ఇందయ్య తదితరులున్నారు.



### ఉషోదయా పాఠశాలలో ఇస్రో,డి.ఆర్.డి.ఓ వారి సహకారంతో స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్సపో

**మంచిర్యాల టౌన్,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల్ జిల్లా కేంద్రం లోని శ్రీ ఉషోదయా పాఠశాలలో ఇన్స్పైర్ ఇండియా 2025 స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్సపో 2025 కార్యక్రమం కలం ఇన్స్టిట్యూట్ అఫ్ యూత్ ఎక్సలెంట్, యార్లగడ్డ అభిరామ్ మెమోరియల్ గ్రామ సేవ సంయుక్త ఆధ్వర్యంలో తేది 28 జనవరి 2015 మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడును అని పాఠశాల కరెస్పాండంట్ యార్లగడ్డ బాలాజీ పత్రిక సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల పిల్లలు 5000 వరకు హాజరై తరాని,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం పుస్తకాలను అందిస్తామన్నారు. మంగళవారం జరుగబోయే కార్యక్రమంలో మంచిర్యాల్ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్రావు,డాక్టర్ జి.సతీష్ రెడ్డి,మాజీ సెక్రటరీ డిపార్ట్మెంట్ డిఫెన్స్ ఆర్ అండ్ డి చైర్మన్ -డి ఆర్ డి వో,రక్షణ మంత్రి సాంకేతిక ముఖ్య సలహాదారు,మంచిర్యాల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి ఈ ఓ యాదయ్య,డి ఆర్ డి ఎల్,డి ఆర్ డి ఓ,శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారుఅన్నారు. నేషనల్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అండ్ లేబరటరీ -డి ఆర్ డి ఎల్ భారత దేశ రక్షణకోసం క్షేపణి వ్యవస్థ,సాంకేతికతను రూపొందించే ప్రక్రియలు,అభివృద్ధి చేసే ప్రయోగశాల డి ఆర్ డి వో భారత సాయుధ దళాల రక్షణ సాంకేతికత సంబంధిత అంశాలపై ముఖ్య అతిధులు భారత అంతరిక్ష రక్షణ రంగంలో భారతదేశ ప్రయోగాలు,నాటి విజయాలు విద్యార్థులతో పంచుకొనున్నారు అన్నారు. అంతేకాకుండా భారత అంతరిక్ష,రక్షణ సాంకేతిక పరిజ్ఞానాల్లో ముఖ్యమైన నమూనాల ప్రదర్శన కూడా నిర్వహించబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో 5000 మంది విద్యార్థులు,1000 మంది ఉపాధ్యాయులు హాజరవుతారు అన్నారు. వీరిలో 2500 నుంది విద్యార్థులు ప్రభుత్వ సంబంధిత పాఠశాలల నుండి పాల్గొననున్నారు. వీరందరకీ ప్రయాణ సౌకర్యం కొరకు ట్రస్మా మంచిర్యాల్ అధ్వర్యంలో బస్సులు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాట్లను ఉషోదయా పాఠశాల డైరెక్టర్ & కరెస్పాండెంట్ యార్లగడ్డ బాలాజీ పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాట్లలో వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు ట్రస్మా మంచిర్యాల జిల్లా బాధ్యులు,రాష్ట్ర బాధ్యులు,జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

### మండలానికి గోదావరి నీరు అందించండి

**కాసిపేట,జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలానికి జిల్లాలోని గోదావరి నీరు అందించాలని తెలంగాణ ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అటుకపురం రమేష్ ఎంపీఓ సజ్జర్ ఆలీ కు



ప్రజావాణిలో ఇచ్చినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా అడా ప్రాజెక్ట్ నుండి వచ్చే మిషన్ భగీరథ నీరు గత కొన్ని రోజులుగా మండలానికి రావడం లేదని, అడా ప్రాజెక్ట్ మంచిర్యాల జిల్లాకు చాలా దూరం అవ్వడం వలన జిల్లా ప్రజలకు నీరు అందడం లేదని కావున మంచిర్యాల జిల్లాలో ఉన్న గోదావరి నీరు మిషన్ భగీరథ ద్వారాఅందేలా చూడాలని కోరారు.

## పక్షి ప్రేమికుడికి ప్రత్యేక గుర్తింపు

**బోథ్, జనవరి 28,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రానికి చెందిన జక్కుల వెంకటేష్ ను ప్రకృతిలో పక్షులకు గల ప్రత్యేకతను, పక్షుల సంరక్షణ కోసము చేస్తున్న సేవలకు గాను నిర్మల్ లోని వాసవి విద్యా విహార్ లో విద్యా సంస్థ ల చైర్మన్, మాజీ సిబిఐ జేడీ లక్ష్మీనారాయణ శాలువాకప్పి సన్మానించారు. అలాగే వెంకటేష్ చేసిన సేవా కార్యక్రమాలను తెలుసుకొని, ప్రకృతి పై, పక్షులపై గల ప్రేమను చూసి ప్రశంశించడం జరిగినది. ఈ సందర్భంగా వెంకటేష్ . బర్డ్ ఫీడర్ ను జేడీ లక్ష్మీ నారాయణ కి బహుకరించడమైనది.

